www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
05-07-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 175
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## సర్ ఫారం నింపడంలో ప్రజలకు అవగాహన

- కానుకుంటలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు
- ప్రతి అర్హత గల ఓటరు తప్పనిసరిగా ఫారం నింపాలని సూచన

గుమ్మడిదల, జులై 4 (సిరి న్యూస్): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గుమ్మడిదల మండల రెవెన్యూ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు.

4





# ఎస్ఐఆర్‌పై అపోహలు వద్దు!

- ప్రతి ఓటరు తెలుసుకోవాల్సిన కీలక విషయాలు
- ఓటు ఉన్నా.. కొత్తగా నమోదు చేసుకునే వారైనా.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం తప్పనిసరి

రామచంద్రపురం, జూలై 4 (సిరి న్యూస్): దేశంలో ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు భారత ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని చేపట్టింది. అర్హులైన ఓటర్ల వివరాలను ధృవీకరించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించినవారు, ద్వంద్వ నమోదులు లేదా అనర్హుల పేర్లను గుర్తించి తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాను తప్పులులేకుండా రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

3



### దొడ్డి కొమురయ్య ధైర్యసాహసాలు
## స్ఫూర్తిదాయకం

- తెలంగాణ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి
- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

2

సంగారెడ్డి, జూలై 4 ( సిరి న్యూస్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మరియు ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.



## దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

- నేటి తరానికి ఆయన స్ఫూర్తిదాయకం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- కొమురయ్య విగ్రహానికి నివాళులు

2

సంగారెడ్డి, జూలై 4 (సిరి న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరగని యోధుడిగా, తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.



## గుమ్మడిదలలో నీటి వనరుల సంరక్షణకు మున్సిపాలిటీ కార్యాచరణ

- ఎర్రచెరువుకు జీవం పోసే కట్టు కాలువ పునరుద్ధరణకు శ్రీకారం
- కాలువల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

3

గుమ్మడిదల, జులై 4(సిరి న్యూస్): తరతరాలుగా గుమ్మడిదల గ్రామానికి ప్రధాన నీటి వనరుగా, వ్యవసాయానికి జీవనాధారంగా నిలిచిన ఎర్రచెరువు పరిరక్షణకు గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. చెరువుకు నీటిని చేరవేసే కట్టు కాలువలు కాలక్రమేణా పూడిపోవడంతో పాటు నిర్లక్ష్యానికి గురికావడంతో సహజ నీటి ప్రవాహం దెబ్బతింటున్న నేపథ్యంలో వాటికి పునర్జీవం పోసేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించింది.



# దొడ్డి కొమురయ్య ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- తెలంగాణ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి
- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, జూలై 4 (సిరి న్యూస్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమరయ్య కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమరయ్య పేరు చెరగని ముద్ర వేసిందని కొనియాడారు. ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, త్యాగనిరతి నేటి భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అప్పట్లోనే ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమరయ్య ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.



# దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

- నేటి తరానికి ఆయన స్ఫూర్తిదాయకం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- కొమురయ్య విగ్రహానికి నివాళులు

సంగారెడ్డి, జూలై 4 (సిరి న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరగని యోధుడిగా, తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, నిరంకుశ పాలనకు, అణచివేతకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన ప్రాణాలను త్యాగం చేసిన తీరు వెలకట్టలేనిదని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, పుష్ప నగేష్, లాడే మల్లేశం, లాడే బాలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి తమ నివాళులర్పించారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సకాలంలో నిధులు జమ చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు
- స్పష్టం చేసిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం


సంగారెడ్డి, జూలై 4 (సిరి న్యూస్): రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో నిధులు జమ చేయడాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తాలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు సకాలంలో భరోసా నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ మాథ్యూస్, సీనియర్ నాయకుడు రఘు గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు రాజు గౌడ్, వంశీ, రమేష్, శైలేష్, శ్రీశైలం, మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్, కుతూబ్, జహీర్, తహెర్, కాంగ్రెస్ నాయకులు భూమేశ్, ఖాలీల్, కంది మొగలయ్య, కశిని రాజు, రాజంపేట శ్రీను, చిత్తారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

మెదక్, జులై 4 (సిరి న్యూస్) ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం రామాయంపేట తహశీల్దార్ రజనీకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదిక ప్రకారం 51 శాతం ఫిట్ మెంట్‌ను ప్రకటించాలని కోరారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని, కేజీబీవీ సిబ్బందికి జీరో పద్ధతి ద్వారా ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం రామాయంపేట మండల అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, మండల కార్యదర్శి సిద్ధిరములు, రాష్ట్ర బాధ్యులు వెంకటస్వామి, జిల్లా బాధ్యులు నాగరాజు గౌడ్, సంతోష్, గోపాల్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.








# ఎస్ఐఆర్‌పై అపోహలు వద్దు!

- ప్రతి ఓటరు తెలుసుకోవాల్సిన కీలక విషయాలు
- ఓటు ఉన్నా.. కొత్తగా నమోదు చేసుకునే వారైనా.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం తప్పనిసరి

**రామచంద్రపురం, జూలై 4 (సిరి న్యూస్): దేశంలో ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు భారత ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని చేపట్టింది. అర్హులైన ఓటర్ల వివరాలను ధృవీకరించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించినవారు, ద్వంద్వ నమోదులు లేదా అనర్హుల పేర్లను గుర్తించి తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాను తప్పులులేకుండా రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.**

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటికే ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్దేశిత ఫారాన్ని నింపి సమర్పించాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. “నాకు ఇప్పటికే ఓటు ఉంది... ఎలాంటి మార్పులు లేవు... ఫారం నింపాల్సిన అవసరం లేదు” అనే భావన సరైంది కాదని స్పష్టం చేస్తున్నారు. ప్రతి ఓటరి వివరాల ధృవీకరణ కోసం ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనడం అవసరమని పేర్కొంటున్నారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసి కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన యువత వెంటనే ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఓటు నమోదు చేయించుకోని అర్హులైన వారు కూడా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి సమర్పించాలని అధికారులు కోరుతున్నారు. ప్రత్యేకంగా 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారు ఎస్ఐఆర్ ఫారంలో తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఒకవేళ ఇంట్లో 2002 కంటే ముందు నమోదైన తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ఓటరు వివరాలు అందుబాటులో లేకపోతే, ఎన్నికల కమిషన్ సూచించిన సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసి నిర్ణీత గడువులోగా ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు, బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటరు వివరాలను సకాలంలో ధృవీకరించుకుని, స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలి: తహసీల్దార్ సరస్వతి



**ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టిందని రామచంద్రపురం తహసీల్దార్ సరస్వతి తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఫారాలను సమర్పించాలని ఆమె కోరారు. ఎలాంటి సందేహాలు లేదా అపోహలు ఉన్నా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), ఎన్నికల నమోదు అధికారులు లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.**

---

- ఎర్రచెరువుకు జీవం పోసే కట్టు కాలువ పునరుద్ధరణకు శ్రీకారం
- కాలువల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

# గుమ్మడిదలలో నీటి వనరుల సంరక్షణకు మున్సిపాలిటీ కార్యాచరణ

**గుమ్మడిదల, జులై 4(సిరి న్యూస్):** తరతరాలుగా గుమ్మడిదల గ్రామానికి ప్రధాన నీటి వనరుగా, వ్యవసాయానికి జీవనాధారంగా నిలిచిన ఎర్రచెరువు పరిరక్షణకు గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. చెరువుకు నీటిని చేరవేసే కట్టు కాలువలు కాలక్రమేణా పూడిపోవడంతో పాటు నిర్లక్ష్యానికి గురికావడంతో సహజ నీటి ప్రవాహం దెబ్బతింటున్న నేపథ్యంలో వాటికి పునర్జీవం పోసేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించింది. శనివారం మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టు కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. పనులను ప్రారంభించిన అనంతరం కాలువ పరిస్థితిని పరిశీలించిన చైర్మన్ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిస్థాయిలో తొలగించి, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

### ★చెరువుల పరిరక్షణతోనే భవిష్యత్‌కు నీటి భద్రత★


చెరువుల పరిరక్షణతోనే భవిష్యత్తుకు నీటి భద్రతగా మారుతుందని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచెరువు గుమ్మడిదల ప్రజలకు అత్యంత కీలకమైన నీటి వనరని పేర్కొన్నారు. ఒకప్పుడు వ్యవసాయం, భూగర్భ జలాల పెరుగుదలతో పాటు గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకు ఈ చెరువు ప్రధాన ఆధారంగా ఉండేదని గుర్తు చేశారు. అయితే కట్టు కాలువలు దెబ్బతినడం, పూడిక పేరుకుపోవడం వల్ల చెరువుకు సహజ నీటి ప్రవాహం తగ్గిపోయిందని అన్నారు. కాలువలను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తే వర్షపు నీరు ఎర్రచెరువులోకి సక్రమంగా చేరడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, భూగర్భ జలాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. చెరువులు, కట్టు కాలువలు సక్రమంగా ఉంటేనే రైతులకు, గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.






### నీటి వనరుల పరిరక్షణలో ప్రజలూ భాగస్వాములు కావాలి

గుమ్మడిదల పరిధిలోని చెరువులు, కట్టు కాలువలను దశలవారీగా అభివృద్ధి చేసి నీటి వనరులను సంరక్షించేందుకు మున్సిపాలిటీ కార్యాచరణ రూపొందించిందని చైర్మన్ వెల్లడించారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా నీటి వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, చెరువులు, కాలువలను ఆక్రమణలు, కాలుష్యం బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటి వనరులను సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజ సంపదను అందించవచ్చని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ కత్తుల రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, నాయకులు వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.




# 'సర్' ప్రక్రియతో పారిశ్రామిక ప్రాంతంలో ఓటర్ల సంఖ్య తగ్గేనా?

**గుమ్మడిదల (సిరి న్యూస్): ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా చేపడుతున్న 'సర్' (ఎస్ఐఆర్) ప్రక్రియ గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతంలోని ఓటర్ల సంఖ్యపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గతంలో ఉపాధి కోసం వచ్చి ఇక్కడ ఓటు నమోదు చేసుకున్న పలువురు ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో, ఈ ప్రక్రియ అనంతరం ఓటర్ల జాబితాలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.**

- **గుమ్మడిదలలో వేలాది ఓట్లపై ప్రభావం చూపే అవకాశం**
- **ఒకే ప్రాంతంలో ఓటు నమోదు నిబంధనతో మారనున్న ఓటర్ల లెక్కలు**

## పారిశ్రామికీకరణతో పెరిగిన ఓటర్ల సంఖ్య

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందడంతో ఆంధ్ర ప్రాంతంలోని పలు జిల్లాల నుంచి వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోసం ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఆ సమయంలో చాలామంది ఇక్కడే ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత ఉపాధి, కుటుంబ పరిస్థితులు, ఇతర కారణాలతో చాలామంది తిరిగి ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. అయినప్పటికీ వారి పేర్లు గుమ్మడిదల ఓటరు జాబితాలో కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో కొందరు తిరిగి వచ్చి ఇక్కడే ఓటు వేస్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న 'సర్' ప్రక్రియ ప్రకారం ఒక వ్యక్తికి దేశంలో ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి. ఫారం పూర్తి చేసే సమయంలో ప్రస్తుత నివాసం, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉండటంతో, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో స్థిరపడిన వారు అక్కడే తమ ఓటు హక్కును కొనసాగించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## ధ్రువీకరణ తర్వాతే తుది స్పష్టత

**గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం గ్రామాలలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని స్థానికంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా చాలాకాలంగా ఇక్కడ నివసించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఓటర్ల జాబితాలో ఎలాంటి మార్పులు జరుగుతాయన్నది 'సర్' ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల అధికారులు చేపట్టే పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియ ఆధారంగా తేలనుంది. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో సరిచూసుకుని, అవసరమైన పత్రాలతో ఫారాలను సమర్పించాలని ఎన్నికల సిబ్బంది సూచిస్తున్నారు.**

# సర్ ఫారం నింపడంలో ప్రజలకు అవగాహన

- **కానుకుంటలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు**
- **ప్రతి అర్హత గల ఓటరు తప్పనిసరిగా ఫారం నింపాలని సూచన**






**గుమ్మడిదల, జులై 4 (సిరి న్యూస్):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గుమ్మడిదల మండల రెవెన్యూ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ పరమేశం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పాల్గొన్నారు. సర్ ఫారం నింపే విధానం, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, నమోదు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఫారం సమర్పణ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులు వివరించారు. గ్రామంలోని ప్రతి అర్హత గల ఓటరు తప్పనిసరిగా సర్ ఫారం పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేసిన సర్ ఫారాలను ప్రతి కుటుంబం సక్రమంగా నింపేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైన వారికి ప్రత్యక్షంగా సహాయం అందించాలని గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటారెడ్డి, ఉప సర్పంచ్ పాషా, వార్డు సభ్యులు, జీపీఓ సతీష్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, బీఎల్‌వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ★విద్యార్థుల ద్వారా ప్రతి ఇంటికీ అవగాహన★

కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కూడా సర్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఫారం ఎలా నింపాలి, ఏ వివరాలు నమోదు చేయాలి, ఏ పత్రాలు జత చేయాలి అనే అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా మండల తహసీల్దార్ పరమేశం వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు తమ ఇంటి ప్రక్కన ఉన్న ఓటు హక్కు దారుల యొక్క సర్ ఫారం నింపడంలో సహాయం చేయాలని, ప్రతి అర్హత గల ఓటరు జాబితాలో తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చైతన్యం కల్పించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'సర్ ఫారం నింపడంలో ఓటర్లకు అయోమయం'... సిరి కథనానికి స్పందన

శుక్రవారం 'సర్ ఫారం నింపడంలో ఓటర్లకు అయోమయం' అనే శీర్షికతో సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సర్ ఫారం నింపే విధానంపై ఓటర్లు ఎదుర్కొంటున్న సందిగ్ధత, అవగాహన, పాత వివరాల నమోదు వంటి అంశాలను కథనంలో ప్రస్తావించడంతో రెవెన్యూ అధికారులు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రజలకు ప్రత్యక్షంగా వివరాలు తెలియజేయడం, విద్యార్థులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం ద్వారా గ్రామంలో సర్ ప్రక్రియపై అవగాహన పెరిగి, ప్రతి అర్హత గల ఓటరు తన ఫారాన్ని సకాలంలో పూర్తి చేసి సమర్పించే అవకాశం ఏర్పడుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.